BHARATH SAMACHAR DIGITAL

4, సెప్టెంబర్ 2025, గురువారం

భారత్ సమాచార్

# మౌలిక వసతులు కల్పించాలి: జేఏసీ




**భారత్ సమాచార్.నెట్, వనపర్తి**: చిన్నంబావి మండలం ఏర్పడి తొమ్మిదేళ్లు గడిచినా, కనీస సౌకర్యాలు లేవని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయన, అద్దె భవనంలో నడుస్తున్న తహశీల్దార్ కార్యాలయాన్ని, వారపు సంతను సందర్శించారు. అనంతరం వ్యాపారులతో, ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందన్నారు. ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో బస్టాండు, తాగునీరు, టాయిలెట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు వీవీ గౌడ్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, నాగరాజు, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని కథనాలు

> గణేష్ నిమజ్జనం రోజు ముస్లిం జెండాలు.. నాయకుల ధర్నా

© 2025 Bharath Samachar